క్లుప్తంగా

నేడు మంత్రి రాక

కంబదూరు: రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ బుధవారం కంబదూరు మండల కేంద్రానికి రానున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే పింఛన్ల పెంపు వారోత్సవాల్లో మంత్రి పాల్గొననున్నట్లు ఎంపీడీఓ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో ఓ తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని పింఛన్ లబ్ధిదారులు హాజరు కావాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



మాజీ ఎమ్మెల్యే విశ్వ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకుడు కొత్తపల్లి సురేష్

విడపనకల్లు: మండలంలోని చీకలగురికి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి సురేష్ మంగళవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌పార్టీలోకి చేరారు. సురేష్‌కు మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

గుమ్మఘట్ట: వైఎస్సార్ సామాజిక భద్రత పథకంలో రూ.2,500 నుంచి రూ.2,750కు పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి బుధవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పింఛన్ లబ్ధిదారులు, సర్పంచులు, జెడ్పీటీసీ సభ్యుడు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

అగ్రికల్చర్ ఫారంలో టెస్ట్ హార్వెస్టింగ్

కణేకల్లు: స్థానిక వ్యవసాయ విత్తనోత్పత్తిక్షేత్రంలో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన వరి పంటపై మంగళవారం డీఏఓ చంద్రనాయక్ ఆధ్వర్యంలో టెస్ట్ హార్వెస్టింగ్ (పంటకోత దిగుబడి) ప్రయోగాలు నిర్వహించారు. పీడీడీఎఫ్ ఫారంలో 67.50 ఎకరాల్లో వరి సాగు చేయగా.. ఎస్ఎస్ఎంఎఫ్ ఫారంలో 72.50 ఎకరాల్లో వరి సాగు చేశారు. గతంలో తక్కువ దిగుబడి చూపారన్న ఆరోపణలు రావడంతో డీఏఓ స్వయంగా పంట దిగుబడులను పరిశీలించారు. ఏడీఏ రవీ, ఏఓ శ్రవణ్‌కుమార్, ఏఈఓ మనీకుమార్ రెండు క్షేత్రాల్లో 20 శ్యాంపిల్స్ తీసి దిగుబడి పరీక్షించారు.

రైతులకు ప్రభుత్వం అండ

కళ్యాణదుర్గం రూరల్: రైతులెవరూ అధైర్యపడాల్సిన పనిలేదని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఏఓ జగదీష్ అన్నారు. జీవనరేఖ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవసాయ శాఖ సిబ్బందితో కలసి ఆయన హులికల్లు, బోరంపల్లిలో పర్యటించారు. రబీలో వివిధ పంటలు సాగుచేసిన వివరాలను ఈ-క్రాప్ బుకింగ్ చేశారు.

జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక

శెట్టూరు: ములకలేడు ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువుతున్న జి. రాధిక జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు శివకేశవులు తెలిపారు. కదిరిలో గత నెల 28 నుంచి 30 వరకూ జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో రాధిక ప్రతిభ కనపరిచి జాతీయస్థాయికి ఎంపికైందన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

కణేకల్లు: గురుకుల పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలని డీసీఓ ఎన్.బాలాజీనాయక్ ఆదేశించారు. కణేకల్లుక్రాస్‌లోని గురుకుల పాఠశాలను డీసీఓ మంగళవారం సందర్శించారు. ప్రిన్సిపాల్ వెంకటనాయుడు, వైస్ ప్రిన్సిపాల్ నారాయణస్వామితోపాటు లెక్చరర్లతో డీసీఓ సమావేశమై విద్యాబోధన, సిలబస్, రివిజన్స్‌పై సమీక్షించారు.

కర్ణాటక మద్యం ప్యాకెట్ల పట్టివేత



పట్టుబడిన కర్ణాటక మద్యం, కారుతో ఎస్ఐ రాజేష్

కంబదూరు: కర్ణాటక నుంచి కళ్యాణదుర్గానికి తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని కంబదూరు పోలీసులు పట్టుకున్నారు.మంగళవారం ఉదయం ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలసి ములకనూరు క్రాస్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కళ్యాణదుర్గానికి చెందిన శిరిష, మంజునాథ్ గౌడ్, నాగరాజు కర్ణాటక నుంచి కారులో కర్ణాటక మద్యం తరలిస్తుండగా గుర్తించి అరెస్టు చేశారు. వారి నుంచి 1440 హెవార్డ్స్ టెట్రా ప్యాకెట్లు,కారును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఏఎస్ఐ ఓబుళపతి, హెడ్‌కానిస్టేబుళ్లు జాఫర్, రమేష్, కానిస్టేబుళ్లు మల్లన్న, హరీష్, అశ్విని పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం



కూడేరు: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



బెళుగుప్ప: మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసుడు

- మాజీ ఎమ్మెల్యే విశ్వ, నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసులు

కూడేరు: వచ్చే ఎన్నికల్లో ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగువేద్దామని నియోజకవర్గ పరిశీలకుడు , చిత్తూరు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం కూడేరులో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వాటిని వలంటీర్లు తమ పరిధిలోని ప్రతి కుటుంబానికి వివరించాలని సూచించారు. మళ్లీ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవమని ప్రజలకు సూచించాలని ఆయన వివరించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుంటే, అది చూసి టీడీపీ అధినేత చంద్రబాబు జీర్ణించుకోలేక తాను అధికారంలోకి వస్తే వలంటీర్ల కథ చూస్తానంటూ మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకొని ఎల్లోమీడియా,సోషియల్ మీడియాను అడ్డుపెట్టుకొని సీఎం జగన్, ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని తిప్పుకొండని పార్టీ నేతలకు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమణ, మండల అగ్రి అడ్వైజరీ చైర్‌పర్సన్ నిర్మలమ్మ, వైస్ ఎంపీపీలు సుబ్బమ్మ, దేవా, కో-ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్, జిల్లా నేతలు సీపీ వీరన్న, తుప్పటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: ఉరవకొండలో ఎమ్మెల్యేగా గెలిచి నాలుగేళ్లు హైదరాబాద్ ఏసీ గదుల్లో ఉండి ఎన్నికల సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో వచ్చే నాయకులు మనకు వద్దని, నిరంతరం ప్రజాశ్రేయస్సుకు కృషి చేసి ప్రజల మధ్యనే వుండే నాయకులు మనకు కావాలని నియోజకవర్గ పరిశీలకుడు, చిత్తూరు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీనివాస్ గార్డెన్‌లో పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్, ఎంపీపీ పెద్దన్న ఆధ్వర్యంలో జరిగిన సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆయనతోపాటు ఉరవకొండ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికీ నవరత్న పథకాలతో రూ.లక్షల్లో లబ్ధి చేకూర్చిందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సీపీ వీరన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, ఆవులెన్న సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాసులు, జెడ్పీటీసీ మమత, వైస్ ఎంపీపీ రేఖమ్మ, బూత్ కమిటీ మండల కన్వీనర్ మచ్చన్న, సర్పంచ్‌లు సాలిబాయి, రత్నమ్మ, రమేష్, ఎండీ పెద్దన్న, మారుతమ్మ, ప్రకాశ్‌రెడ్డి, ఎంపీటీసీలు శకుంతలాబాయి, ప్రసాద్, నాయకులు త్రిలోక్‌రెడ్డి, పాటిల్ నాగిరెడ్డి, రామేశ్వరరెడ్డి, మారుతిరెడ్డి, అశోక్,వెంకటరెడ్డి, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

జగన్ పరిపాలన చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయ్..

విడపనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనను చూసి ప్రజల్లోకి వెళ్లడానికి ప్రతిపక్షాలు భయపడుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, చిత్తూరు జెడ్పీ చైర్మన్, నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసులు అన్నారు. ఉరవకొండలోని వీరశైవ లింగాయతీ కల్యాణ మండపంలో విడపనకల్లు మండలంలోని వలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పనితీరుకు భిన్నంగా సీంఎ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సాగుతోందన్నారు. కేశవ్‌కు పదవి ఉంటే తప్పా ప్రజల్లోకి రాడన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, మండల కన్వీనర్ బసన్న, జెడ్పీటీసీ హనుమంతు, నాయకులు భరత్‌రెడ్డి, సింగాడి తిప్పయ్య, కరణం భీంరెడ్డి, సీపీ వీరన్న, శ్రీరాములు, సర్పంచులు మోదుపల్లి రామాంజినేయులు, రామాంజనరెడ్డి, జయసింహ, కురబ రమేష్, అశోక్‌రెడ్డి, హంపయ్య, వడ్డే మడకశిర, శీనాస్వామి , వంకాల గోవిందు, బ్యాంకు ఓబుళేసు, మహానంది, ప్యాపిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో మంత్రి కేవీ ఉషశ్రీచరణ్



మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం: గ్రామ/వార్డు సచివాలయాలతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమైంది. ఈ వ్యవస్థను తీసుకొచ్చిన సీఎం వైఎస్ జగన్‌హన్‌రెడ్డికి ప్రజలు రుణపడి ఉండాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు రెవెన్యూ కాలనీలో మంగళవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మితో కలసి మంత్రి ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిపై ఆరా తీశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ప్రతి ఇంట్లో అర్హులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. గత టీడీపీ హయాంలో గ్రామ పంచాయతీలను చంద్రబాబు నిర్వీర్యం చేశారని విమర్శించారు. జన్మభూమి కమిటీల పేరుతో అర్హులకు మొండిచేయి చూపారని గుర్తుచేశారు. అనంతరం మూడేళ్ల పాలనకు సంబంధించి లబ్ధిని తెలిపే కరపత్రాలను మంత్రి ఇంటింటికీ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు, నాయకులు నరేంద్రరెడ్డి, సుధీర్, మండల మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు హేమ, దివ్య, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్షావలి, రామాంజనేయులు, రాము, ఆంజనేయులు, ఉమేష్, గణేష్, తమ్మన్న, జోసెఫ్ కిశోర్, మల్లిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కళ్యాణదుర్గం/కుందుర్తి: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని పార్వతి నగర్‌లో మంత్రి ఉషశ్రీచరణ్ బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు.. ఈ మేరకు మంగళవారం మంత్రి కార్యాలయ ప్రతినిధులు ఓ ప్రటన విడుదల చేశారు. అలాగే కుందుర్పి మండలంలోని రుద్రంపల్లిలో మంత్రి ఉదయం 6:30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని బీఎన్‌హళ్లి పంచాయతీలోని బొమ్మక్కపల్లిలో బుధవారం ఉదయం 7 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన



లబ్ధిదారులకు పెంచిన పింఛన్ అందజేస్తున్న గౌని ఉపేంద్రరెడ్డి తదితరులు

రాయదుర్గం రూరల్: పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి అన్నారు. మండలంలోని టి.వీరాపురం గ్రామంలోని సచివాలయంలో సర్పంచ్ ఓబుళమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, కోఆప్షన్ సభ్యులు దిలావర్‌బాషాతో కలసి పెంచిన పింఛన్లను మంగళవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజమ్మ, కొండాపురం సొసైటీ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కొల్లమ్మ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజు, నాయకులు మహేష్ , బొమ్మయ్య, బొమ్మంతరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మండలంలోని టి.వీరాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీటీ రవికాంత్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జునతో, సర్పంచ్ ఓబుళమ్మ, ఎంపీటీసీ రాజమ్మతో కలసి 70 మంది విద్యార్థులు, అధ్యాపకులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో సర్పంచు మోనాలిసా అధ్యక్షతన పెంచిన పింఛన్లతో పాటు నూతన ఫించన్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుశీలారాణి హాజరయ్యారు. ఉపసర్పంచు మధురెడ్డి, యువజన విభాగం జిల్లాకార్యదర్శి శ శాంక్‌రెడ్డి, మండల కార్యదర్శి నల్లబోతుల రాజు తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు గ్రామంలో సచివాలయం1, 2 పరిధిలో నూతనంగా మంజూరైన 43 మందికి పింఛన్లను ఎంపీపీ కరణం పుష్పావతి అందజేశారు. ఎంపీటీసీ ఓబుళేసు ,సర్పంచు సుశీల, మాజీ సర్పంచులు భీంరెడ్డి, ఉమాశంకర్, పంచాయితీ కార్యదర్శి సోమయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడానికే టోర్నీ



విజేత జట్టుకు కప్ అందజేస్తున్న కాపు ప్రవీణ్ కుమార్ రెడ్డి

రాయదుర్గం రూరల్: నియోజకవర్గంలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికే రెండేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఆర్‌వైఎస్ఎల్ (రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్) టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు కాపు ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని జుంజురాంపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల మైదానంలో మంగళవారం మండలస్థాయి క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన పోటీలో విన్నర్ కెంచానపల్లి జట్టుకు రూ.10 వేలు, రన్నర్ కాశీపురం జట్టుకు రూ.5వేలు అందజేశారు. జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి, బోర్‌వెల్ నాగిరెడ్డి, శివారెడ్డి, ఆర్గనైజర్ ఉడేగోళం అమరేష్ , రేకులకుంట సర్పంచ్ ఎర్రిస్వామిరెడ్డి, ఎంపీటీసీ సురేష్ , కెంచానపల్లి బుజ్జి, నాయుకులు హనుమంతరాయుడు, కొల్లప్ప, జగదీష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట లయన్స్ జట్టుపై గౌనిగుంట జట్టు విజయం

గుమ్మఘట్ట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆర్‌వైఎస్ఎల్-2 ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు, కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆర్థిక సౌజన్యంతో క్రీడా టోర్నీ మండలంలోని పూలకుంట గ్రామ సమీపంలో పది రోజుల నుంచి హోరాహోరీగా సాగింది. మంగళవారం నిర్వహించిన ఫైనల్లో గుమ్మఘట్ట లయన్స్ జట్టుపై గౌనిగుంట జట్టు విజయం సాధించింది. విన్నర్ జట్టుకు రూ.10 వేలు, రన్నర్ జట్టుకు రూ.5 వేలను జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్ అందజేశారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మంజునాథ, బేలోడు సర్పంచ్ ఉమేష్, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, కాంట్రాక్టర్ ఆర్‌టీ కాంతారెడ్డి, నాయకులు హనుమప్ప, సుధాకర్‌రెడ్డి, రామప్ప, రంగసముద్రం గోవింద, ఆర్గనైజర్లు శీన, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు

ఉరవకొండ: స్థానిక బాలయోగి ఎస్సీ గురుకుల పాఠశాలలో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో మంగళవారం ఉరవకొండ ప్రభుత్వాస్పత్రి పీపీ యూనిట్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌యూనిట్ ఆఫీసర్ లక్ష్మానాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాహితి ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ న్యూఇయర్ వేడుకల సందర్భంగా నలుగురు విద్యార్థినులు కేక్, చాకెట్లు ఎక్కువ తినడం వల్ల దగ్గుబారిన పడ్డారన్నారు. విద్యార్థినిలకు ఎలాంటి ఫుడ్ పాయిజన్ కాలేదన్నారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ భారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సౌకర్యంగా బస్సులు నడుపుతున్నాం

కళ్యాణదుర్గం: పాఠశాలలు, కళాశాలలకు వచ్చే విద్యార్థులకు సౌకర్యంగానే ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని కళ్యాణదుర్గం డిపో మేనేజర్ రామచంద్ర తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు డిపో వద్ద ఆందోళనకు దిగడం సరైంది కాదన్నారు. కళాశాలలకు వెళ్లి ఆందోళన చేసే విద్యార్థులకు టీసీలు ఇవ్వాలని తాను చెప్పాననడం అవాస్తమన్నారు. విద్యార్థులకు అనుగుణంగా బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.

మాతాశిశు మరణాలు నియంత్రించాలి

గుమ్మఘట్ట: మాతాశిశు మరణాలు నియంత్రించేదుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వైద్యులు రమేష్, బాలాజీనాయక్ సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశావర్కర్లతో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు కార్యక్రమంలో సీహెచ్ఓ మురళీధర్, సూపర్‌వైజర్లు రవికుమార్, బయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా వైఎస్సార్ బీమా



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిల్ సభ్యులు

రాయదుర్గంటౌన్: వైఎస్సార్ బీమా పథకం పేదలకు అండగా నిలుస్తోందని మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా అన్నారు. పట్టణంలోని 14వ వార్డు డ్రైవర్స్ కాలనీలో అనారోగ్యంతో కమ్రున్(33) అనే మహిళ మృతి చెందింది. వైఎస్సార్ బీమా కింద రూ.10 వేలు తక్షణ నగదు సాయాన్ని శుక్రవారం బాధిత కుటుంబానికి చెందిన నామిని, మృతురాలి కుమార్తె నసీమాకు అందజేశారు. బీమా కింద మిగతా రూ.90 వేలు త్వరలో నామినీ ఖాతాకు జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ముస్తాక్, కౌన్సిలర్లు డిష్ గోవిందు, ఫక్రుద్దీన్, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు సునార్ ఇస్మాయిల్, నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, గంగాధర్, గోరంట్ల సత్యనారాయణ, ఓబ, బషీర్, సచివాలయ ఉద్యోగులు శ్రీనివాసులు, నూర్ మహమ్మద్, సరోజ పాల్గొన్నారు.

పంచలోహ విగ్రహాల వితరణ



ఆలయ కమిటీ పెద్దలకు పంచలోహ విగ్రహాలను అందజేస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని భక్త మార్కండేయస్వామి ఆలయంలో భావనా ఋషి, భద్రావతి అమ్మవారి పంచ లోహ విగ్రహాలను దాతలు మురళీకృష్ణ, భానుప్రకాష్ మంగళవారం అందజేశారు. పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులకు దాత తరుపున వారి బంధువు మార్కండేయ రూ.లక్ష విలువైన పంచ లోహ విగ్రహాలను అందించారు. ఈనెల 28న జరిగే భావనాఋషి, భద్రావతి అమ్మవారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన భీమనపల్లి నాగరాజు, లక్ష్మీదేవి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు అమెరికాలో ఉన్న కుమారులు మురళీకృష్ణ, భానుప్రకాష్ విగ్రహాలను వితరణ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు అరవ శివప్ప ధర్మకర్త ముకుంద, ఉపాధ్యక్షుడు సోమపాండు, సిద్దప్ప, వెంకటేశులు, హనుమంతు, రామచంద్రప్ప, ప్రచార కార్యదర్శి గురు రాఘవేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

లంపీ వైరస్ సోకకుండా చర్యలు చేపట్టండి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని అనేక పశువులకు లంపీ వైరస్ సోకి తిరుతున్నాయని, నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప సూచించారు. మంగళవారం తన చాంబర్‌లో పశువైద్యాధికారి సూర్యనారాయణరెడ్డితో సమావేశమై చర్చించారు. మున్సిపల్, పారిశుధ్య సిబ్బందికి సహకరించి పశువులకు వ్యాక్సిన్, చికిత్స అందజేయాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రయాదవ్, కౌన్సిలర్లు కౌన్సిలర్లు బండి అజయ్, శ్రీనివాసరెడ్డి, 2వ వార్డు ఇన్‌చార్జ్ పొరాళ్ల శివకుమార్ పాల్గొన్నారు.

చిరుత సంచారం

కళ్యాణదుర్గం: పట్టణ సమీపంలోని అనంతపురం బైపాస్‌కు ఆనుకుని ఉన్న అక్కమాంబ కొండ సమీపంలో చిరుత సంచరించినట్లు స్థానికులు తెలిపారు. మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో అనంతపురం వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారులు రోడ్డు దాటుతున్న చిరుతను చూసి భయాందోళన వ్యక్తం చేశారు. అక్కమాంబ కొండ నుంచి రైల్వేస్టేషన్ సమీపంలోని గుట్టవైపు వెళ్లినట్లు ద్విచక్రవాహనదారుడు మంజునాథ్‌రెడ్డి తెలిపారు. కొండ సమీపంలో రాత్రి పూట అటవీ అధికారులు గస్తీలు నిర్వహించాలని స్థానికంగా ఉన్న హోటళ్లు, నర్సరీ నిర్వాహకులు కోరారు.

క్రమశిక్షణతో ప్రయత్నిస్తే కొలువు

ఉరవకొండ: క్రమశిక్షణతో శిక్షణ పొందితే పోలీసు ఉద్యోగం సాధించడం సాధ్యమని ఎస్ఐ వెంకటస్వామి సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, యోగా గురువు నాగమల్లి ఓబుళేసు సహకారంతో కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వారికి ఉచితంగా శిక్షణ తరగతులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు అల్తాఫ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

భూమా మడకశిరకు నివాళి

విడపనకల్లు: మండలంలోని హావళిగి గ్రామంలో మంగళవారం భూమా మడకశిర(40) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తనయుడు, ఖోఖో జిల్లా అధ్యక్షుడు వై.భీంరెడ్డి గ్రామానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు. సర్పంచు గీతమ్మ, ఎంపీటీసీ రాజమ్మ, నాయకులు రఘురాములు, కురుబ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శప్రాయం

రాయదుర్గంటౌన్/రాయదుర్గం రూరల్/కళ్యాణదుర్గం/కుందుర్పి/బ్రహ్మసముద్రం/ వజ్రకరూరు: సమాజంలో అసమానతలు రూపుమాపిన సావిత్రిబాయి పూలే జీవితం మహిళా లోకానికి ఆదర్శప్రాయమని వక్తలు కొనియాడారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం,కుందుర్పి,బ్రహ్మసముద్రం, వజ్రకరూరు మండలాల్లోని విద్యాలయాల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడి రైతులు జాగ్రత్తలు పాటించండి

కళ్యాణదుర్గం రూరల్: మామిడి రైతులు పంటను కాపాడుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఉద్యాన అధికారి ధనుంజయ సూచించారు. మండలంలోని బోరంపల్లి లో మంగళవారం వీరయ్యచౌదరి, ఇతర రైతులకు చెందిన మామిడి తోటలను ఆయన సందర్శించారు. ప్రస్తుతం వేడి ఎక్కువగా ఉన్నందు మామిడి చెట్లకు నీరు అధికంగా పెట్టాలన్నారు. పసుపు, నీలిరంగు జిగురు అట్టలు ఏర్పాటుతో తేనె మంచు పురుగులను నివారించవచ్చని హెచ్ఓ వివరించారు.

పంట పొలాల పరిశీలన

ఉరవకొండ: మండలంలోని ఆమిద్యాల, రాకెట్ల గ్రామాల్లో సాగుచేసిన పలు రకాల పంటలను మంగళవారం జిల్లా వనరుల కేంద్రం(డీఆర్‌సీ) బృందం సభ్యులు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్ర వేత్త చంద్రాయుడు పరిశీలించారు. ఈసందర్భంగా పప్పుశనగ, వేరుశనగ, మిరప, బొప్పాయి రైతులతో మాట్లాడారు. మిరప పంటలో నల్లతామర పురుగు నియంత్రణ కోసం కిలో చొప్పున వర్టిసిల్లియం, బలేరియా పిచికారీ చేయాలన్నారు. వేరుశనగ పంట పూత దశలో ఉంటే ఎకరాకు 200 కిలోల జిప్సం వేసుకుంటే మంచి దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో డీడీఏ మద్దిలేటి, డీఆర్‌సీ శంకర్‌లాల్‌నాయక్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, ఆమిద్యాల పీఏసీఎస్ చైర్మన్ తేజోనాథ్, పెన్నహోబిళం కమిటీ చైర్మన్ అశోక్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యదేవాలయం సందర్శన

ఉరవకొండ: మండలంలోని బూదగవి సూర్యదేవాలయాన్ని మంగళవారం జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్ రామాంజనేయులు సందర్శించారు. మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఉన్న హుండీలకు సీలు వేసినా పగలకొట్టిన సంఘటనపై ఈఓ అంగదాల కృష్ణయ్యతో ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ బూదగవి సూర్యదేవాలయం దేవదాయ శాఖ పరిధిలోకి వచ్చిందని, హుండీలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై త్వరలో జరిగే రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ రామతులసి, ఉండబండ వీరభద్రస్వామి టెంపుల్ ఈఓ రమేష్‌బాబు పాల్గొన్నారు. కాగా ఈనెల 7న బూదగవి సూర్యదేవాలయం ఆలయ హుండీలోని కానుకలను లెక్కించనున్నట్లు ఈఓ అంగదాల కృష్ణయ్య తెలిపారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

కళ్యాణదుర్గం: స్థానిక కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు పాఠశాల విద్యా కమిటీ సభ్యులు పుష్పలత, పురుషోత్తంక్రీడా దుస్తులను పంపిణీ చేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అంతర్ జిల్లా క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు క్రీడా దుస్తులను తమ సొంత ఖర్చుతో అందజేశారు. హెచ్ఎం గ్రంథం శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్‌పర్సన్ ప్రేమావతి, వైస్ చైర్మన్ కరణం తిప్పేస్వామి, కమిటీ సభ్యులు ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం

వజ్రకరూరు: ఉరవకొండ పట్టణంలోని వీరశైవ కల్యాణ మండపంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు వజ్రకరూరు మండలంలోని వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ సుశీలమ్మ తెలిపారు. మంగళవారం వజ్రకరూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర రెడ్డి, చిత్తూరు జిల్లా జెడ్పీ చైర్మన్, ఉరవకొండ నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ యువ జనవిభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి హాజరవుతారన్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు నాయకులు హాజరు కావాలని వారు కోరారు. అలాగే ఉదయం ఉరవకొండ పట్టణం, మండలంలోని గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో వేర్వేరుగా సమావేశం నిర్వహిస్తామని ఎంపీపీ చందా చంద్రమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ తెలిపారు.